

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

పేజీలు : 10

బుధవారం

18 మార్చి 2026




## టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడును భర్తరఫ్ చేయాలి

### తిరుపతిలో వైసీపీ మహిళా నేతలపై లాఠీచార్జికి నిరసనగా నగరంలో భారీ నిరసన

**నెల్లూరు బాలాజీనగర్ మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా ఉంటూ పవిత్రమైన స్థలంలో రాసలీలలు చేస్తున్న టి టి డి చైర్మన్ బి ఆర్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలంటూ సోమవారం తిరుపతిలో వైసీపీ మహిళా నేతలు చేపట్టిన ప్రదర్శనలో మహిళా నేతలపై పోలీసుకు విచక్షణ రహితంగా చేసిన లాఠీచార్జి కి నిరసనగా మంగళవారం వై ఎస్ ఆర్ సీ పీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని వీఆర్సీ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తల నుద్దేశించి మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కాలరస్తున్న బి ఆర్ నాయుడును ప్రభుత్వం వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

## త్వరలో పార్టీ పదవులు

### 17మందికి నామినేటెడ్ పదవులు

**ఆత్మకూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 17 మంది టీడీపీ నాయకులకు వివిధ స్థాయి నామినేటెడ్ పదవులు లభించాయి. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శాసనసభ్యులుగా ప్రాతినిధ్య వహిస్తున్న ఈ నియోజకవర్గానికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, ప్రాంతీయ నామినేటెడ్ పదవులు ఇప్పటివరకు లభించాయి. అదే ఆనం మార్కు అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.**



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**

కాగా ఇంకా కొన్ని కార్పొరేషన్ పదవులు, రాష్ట్ర, జిల్లా స్థాయి పార్టీ పదవులు కూడా ఆత్మకూరు నియోజకవర్గంలో మరికొంత మంది ఆశావహుల్లో పదవులు దక్కనున్నా యని చెబుతున్నారు.ఇప్పటికే రాష్ట్ర స్థాయి లో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్గా మర్రిపాడు మండలానికి చెందిన పుట్టం శ్రీనివాస్ రెడ్డి, కటారి రమణయ్య లకు పదవులు దక్కగా ఇదే మండలానికి చెందిన

02



## పొదలకూరులో ఆగని గ్రావెల్ దందా!

### రియల్ టర్ల గ్రావెల్ దోపిడీ...

#### పోలీసులు దాడులు...మూడు టిప్పర్లు సీజ్



**పొదలకూరు, మేజర్ న్యూస్ :** పొదలకూరు మండలంలోని మరుపూరు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మనభూమి వారి ఇస్కాన్ సిటీ - 2 లేఔట్ కు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న 3 టిప్పర్లను మంగళవారం రాత్రి పోలీసులు సీజ్ చేశారు. పొదలకూరు ఎస్సై మహమ్మద్ హనీఫ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి... మండలంలోని మరుపూరు వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇస్కాన్ సిటీ -2 లే అవుట్ కు ప్రభుత్వ భూమిలో నుంచి మట్టి, గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సమాచారంతో పోలీసులు దాడులు జరిపారు. గ్రావెల్ తరలిస్తున్న మూడు టిప్పర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం తాసిల్దార్ కు రిపోర్టు పంపిస్తామని ఈ సందర్భంగా ఎస్సై హనీఫ్ పేర్కొన్నారు.



**ఇప్పటికే 50 కోట్ల నిధులు సాధించాం**

**అంచెలంచెల అభివృద్ధికి బోలెడు ప్రణాళికలు సిద్ధం**

**మున్సిపల్ తుది సమావేశంలో మంత్రి ఆనం**

### ఆత్మకూరు మున్సిపాలిటీ నెంబర్‌వన్‌గా

## తీర్చిదిద్దుతాం

> ఆత్మకూరు మున్సిపాలిటీని నంబర్ వన్ గా మార్చేందుకు అన్ని రకాల ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని అందరి సమిష్టి సహకారం అవసరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

**ఆత్మకూరు మేజర్ న్యూస్**

మంగళవారం సాయంత్రం ఆత్మకూరు మున్సిపల్ కార్యాల యంలో తుది కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ఆనం అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ల పదవి గడువు ముగియడంతో చివరి సమావేశం నిర్వహించి 32 గదుల అద్దె నిర్ధారణ, నాలుగు కోట్లతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. అనంతరం మంత్రి రామనా రాయణ రెడ్డి ప్రసంగిస్తూ ఐదేళ్లపాటు సేవలందించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లకు వీడ్కోలు శు భాకాంక్షలు తెలుపుతూ ప్రజా జీవితంలో కొనసాగాలని ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతుగా సహకరించాలని కోరా రు. ప్రజాస్వామ్యంలో ఐదేళ్ల కు ఒక దపా ఎన్నికల జరగడం, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం, గడువు ముగిసాక వైదొలగడం ఆనవాయితీగా సాగుతుందన్నారు. గతంలో తాను రాష్ట్ర మంత్రిగా ఆత్మకూరు శాసనసభ్యులుగా

మిగతా 2లో

### నేడు పారిశ్రామిక వినియోగదారుల

## సమస్యల పరిష్కార వేదిక

### ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి...

**నెల్లూరు/వేదాయపాలెం మేజర్ న్యూస్..**



ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికై బుధవారం పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మేరకు మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. పారి శ్రామిక విద్యుత్ సమస్యల్ని త్వరితగతిన

మిగతా 2లో

# త్వరలో పార్టీ పదవులు

మొదటి పేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి శాంతకుమారికి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ పదవి లభించింది. అనంతసాగరం మండలానికి చెందిన మెటుకూరు ధనుంజయ రెడ్డికి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ పదవి లభించింది. ఎస్ పేట మండలంకు చెందిన అబ్బురు రమేష్ నాయుడుకు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించింది. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మర్రిపాడు మండలానికి చెందిన ఆరికట్ల జనార్ధన్ నాయుడును వరించింది. ఆత్మకూరు మండలం చెందిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు కోడలు కంచర్ల మాధవికి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించింది. చేజర్ల మండలానికి చెందిన మాజీ జడ్పిటిసి సభ్యురాలు సల్మాషిరీన్ కు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించింది. వేలూరు కేశవ చౌదరికి సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవి లభించింది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు సంఘాలకు కూడా నామినేటెడ్ పదవులు లభించాయి. ఆత్మకూరు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్గా పరిటాల సత్యనారాయణ, ఆత్మకూరు మండలం బట్టేపాడు సొసైటీ చైర్మన్గా తూమాటి ధనంజయ రెడ్డి, వెన్న వాడ సొసైటీ చైర్మన్గా కొల్లి నరసయ్య నాయుడు, మర్రిపాడు మండలం భీమవరం సొసైటీ చైర్మన్గా ఎర్రమళ్ళ చిన్నారెడ్డి, బూదవాడ సొసైటీ చైర్మన్గా వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, ఏఎస్పేట మండలం రాజవోలు సొసైటీ చైర్మన్గా కాటంరెడ్డి నరసింహారెడ్డి, సంఘం సొసైటీ చైర్మన్గా గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, చేజర్ల సొసైటీ చైర్మన్ గా భూదళ్ళ వీర రాఘవరెడ్డిలు నామినేట్ అయ్యారు. అందరూ ప్రమాణాలు స్వీకారాలు చేసి తమ విధుల్లో కొనసాగుతున్నారు. కాగా రాష్ట్ర,జిల్లా స్థాయిలో పార్టీ పదవులు కూడా ఆత్మకూరు నియోజకవర్గంలో కొందరికి రానున్నాయని పలువురు ఆశిస్తున్నారు.

### నేడు పారిశ్రామిక వినియోగదారుల

# సమస్యల పరిష్కార వేదిక

మొదటి పేజీ తరువాయి

పరిష్కరిం చేందుకు వీలుగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10:30. గంటల నుంచి 11:30 గంటలకు వరకు "పారిశ్రామిక వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక"ను నిర్వహిం చనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో సూపరింటెం డింగ్ ఇంజనీర్ కార్యాలయంలో మొదటి బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారానికి నోచుకోని పారిశ్రామిక విద్యుత్ సమస్యలను మూడవ బుధవారం తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నేరుగా సిఎండిని కలిసి ఆ సమస్యల్ని విన్నవించవచ్చని తెలిపారు. తద్వారా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ సదవకాశాన్ని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉగాది సందర్భంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తిరుప్పావడ సేవ



**కలిగిరి, మేజర్ న్యూస్ :** కలిగిరి గ్రామంలోని శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినం సందర్భంగా మార్చి 19 గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో "తిరుప్పావడ సేవ"ను ఘనంగా నిర్వహించ నున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. తిరుప్పావడ సేవలో భాగంగా స్వామివారిని పులిహోరతో అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని కలిగిరి, పరిసర ప్రాంతాల భక్తులందరూ వీక్షించి పాల్గొనాలని దేవస్థానం తరఫున పిలుపుని చ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసా దాలు స్వీకరించి దైవానుగ్రహం పొందాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## నవోదయ ఫలితాల్లో మెరిసిన పరికోట విద్యార్థిని భావన



కలిగిరి, మేజర్ న్యూస్ : కలిగిరి మండలం పరికోట గ్రామానికి చెందిన 5వ తరగతి విద్యార్థిని పల్లపు భావన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటింది. మంగళవారం విడుదలైన ఫలితాల్లో 100కి 90 మార్కులు సాధించి నవోదయ పాఠశాలలో సీటు దక్కించుకుని గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎం.పి.పి.ఎస్ పరికోట పాఠశాల హెడ్మాస్టర్ కేతా వెంకటరెడ్డి మాట్లాడుతూ భావన సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల మార్గదర్శకతతో పాటు విద్యార్థినీ కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. విద్యార్థిని తల్లి తిరుపతమ్మ, ఉపాధ్యాయురాలు సత్యవతి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు భావనను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.

### టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడును

# భర్తరఫ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి



అనంతరం ఎమ్మెల్సీ, నగర నియోజకవర్గ ఇంచార్జి పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ టి టి డి చైర్మన్ గా బి ఆర్ నాయుడు బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి ఆయన చేస్తున్న ఘన కార్యాలపై నిత్యం వివాదాస్పద వార్తలు వస్తున్నాయన్నారు. తిరుమలలో ప్రస్తుతం జరుగుతున్న అపచారాలు, అక్రమాలు జరుగుతున్న వాటిని పట్టించుకోకుండా దేశంలోని హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. పవిత్ర తిరుమలలో ఇంత జరుగుతున్నా సీఎం చంద్రబాబు నాయుడు బి ఆర్ నాయుడుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దేశంలోని 140 కోట్ల ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. బి ఆర్ నాయుడును ను రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలో శాంతియుత ప్రదర్శన చేస్తున్న వైసీపీ మహిళా నేతలపై అమానుషంగా లాఠీచార్జి చేయడంతో పాటుగా వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. దీంతో పాటుగా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ పై తీసుకున్న చంద్రబాబు తీసుకున్న స్వల్ప చర్యలను సైతం బి ఆర్ నాయుడు మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇందుకు చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్ల కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఇంచార్జి ఆనం విజయకుమార్ రెడ్డి, అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీ నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం







మొదటి పేజీ తరువాయి

ఉన్న సమయంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించానని, డ్రైనేజీలు, త్రాగునీరు,ప్రభుత్వ ఆసుపత్రి, బైపాస్ రోడ్డు, నాలుగు లైన్ల రహ దారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్లు తదితర అభివృద్ధి సాధించామని ఆయన పేర్కొన్నారు. రెండేళ్లుగా శాసనసభ్యులుగా, రాష్ట్ర మంత్రిగా కూటమి ప్రభుత్వం ద్వారా ఆత్మకూరు అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని ఆయన పేర్కొంటూ ఆర్థిక పరిస్థితులు తదితరాల దృష్ట్యా అన్నీ ఒక దఫా సాధ్యం కావని, అంచెలం చెలుగా అభివృద్ధి జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ రెండేళ్లలోనే ఆత్మకూరు మున్సిపాలిటీకి దాదాపు 50 కోట్ల రూపాయలు నిధులు సాధించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఆత్మకూరు బైపాస్ రోడ్డు విస్తరణ, నగరవనం, స్టేడియం, సిమెంట్ రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల నిర్మాణం తదితర పనులు జరుగుతున్నాయని, బీసీ గురుకుల పాఠశాలను మం జూరు చేయించి జూనియర్ కాలేజీ గా కూడా అప్గ్రేడ్ చేయించానని మంత్రి వెల్లడించారు. ఆత్మకూరును అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు బోలెడు ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు సాధించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని అందుకు అందరూ ప్రత్యేకంగా సహకారం అందించాలని మంత్రి ఆనం పేర్కొన్నారు. పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా ఆత్మకూరు చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ లు డాక్టర్ కోడూరు శ్రావణ్ కుమార్ రెడ్డి, సర్దార్,కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, దగ్గుబాటి శివకోట రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, గంధళ్ల వేణు, పుచ్చలపల్లి రాధిక, షేక్ మహబూబ్ బాషా, సూరా భాస్కర్ రెడ్డి, మొలబంటి రాజశేఖర్, షేక్ గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, టీ తిరుపతమ్మ, జి సంధ్య, తుమ్మల త్రివేణి, సయ్యద్ నౌషాద్ బేగం, దిల్షాద్ బేగం లను మంత్రి ఆనం స్వయంగా శాలువాలు బొకేలు నూతన దుస్తులతో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ తరఫున కమీషనర్ సి. గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ,మున్సిపల్ వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్ర రెడ్డి, తెలుగుదేశం నాయకుడు తాళ్లూరు గిరినాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మండలాధ్యక్షుడు కేత వేణుగోపాల్ రెడ్డి, కార్పొరేషన్ల డైరెక్టర్లు అబ్బూరు రమేష్ నాయుడు, కంచర్ల మాధవి, తెలుగుదేశం నాయకులు పరిటాల సత్యనారాయణ, ఎల్వి రమణయ్య, దోర్నాదుల సురేష్ బాబు,ఇందూరు వెంకటరమణారెడ్డి,తోడేటి వెంకటయ్య, రేష్మ, రబ్బాని, నాగులూరు చిన్నబ్బయ్య, తోట సందీప్, కాపా వెంకటసుబ్బయ్య, కొప్పోలు చిన్నపరెడ్డి, హయత్ భాష, కాటంరెడ్డి నరసింహారెడ్డి, మునగపాటి సునీత, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్ భాష, ముజీబుల్లా,నోటి వినయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆటిజం భవిత కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**వింజమూరు మేజర్ న్యూస్ :** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటయి ఉన్న ఆటిజం భవిత కేంద్రాలను మంగళవారం ఏ ఎస్ పి డి రవీంద్రనాథ్ రెడ్డి అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య సహిత విద్య కోఆర్డినేటర్ ప్రసాదులు సందర్శించారు ఈ సందర్భంగా వారు పిల్లల భవిష్యత్తులో వారి బోధన మరియు ప్రగతి పిల్లల యొక్క బ్యాచ్ల ద్వారా తెలుసుకున్నారు దివ్యాంగ పిల్లలకు సరైన రీతిలో బోధన జరగాలని వారి మానసిక పరిస్థితికి అనుగుణంగా బోధించినట్లయితే వారి స్వరూపంగా గ్రహించే అవకాశం ఉంటుందన్నారు అంతే కాకుండా వారి మానసిక ఉల్లాసం కోసం సరైన ప్రయత్నాలు చేయాలన్నారు అప్పుడే వారు చెప్పే విషయాన్ని గ్రహించేందుకు వీలుగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంఈఓ 1 మరియు 2 పి రమేష్ సిహెచ్ మధుసూదన్ రెడ్డి భవిత ఉపాధ్యాయులు మధు భాష పిల్లలు ఉన్నారు.

## ట్యాంక్ బండ్ పనులను త్వరతగతిన ప్రారంభించండి.

### డ్వామా అడిషనల్ పీడీ స్వరూప్



**వింజమూరు మేజర్ న్యూస్ :** వింజమూరు పట్టణంలో నీటి పారుదల కార్యాలయం నుండి బంగ్లా సెంటర్ వరకు నూతనంగా నిర్మితమవుతున్న ట్యాంక్ బండ్ పనులను డ్వామా అడిషనల్ పీడీ స్వరూప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విబిజీ –రామ్ జీ పథకం ద్వారా నిధులు మంజూరు కావడం జరుగుతుందని,ఈ నిధులను ఉపయోగించి ట్యాంక్ బండ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. 50 లక్షల రూపాయలతో నిర్మితమవుతున్న ఈ ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశీలించి, భవిష్యత్ తరాలకు అణువుగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో , విద్యుత్ అలంకరణలతో ట్యాంక్ బండ్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలియజేసేరు. ఈ కార్యక్రమంలో డిపిటి మేనేజర్ నాయుడు, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఏపీవో శ్రీనివాసులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌లో ఇంటి స్థలాలకు పెద్ద ఎత్తున వినతులు: మేయర్

**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాలతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నగర నియోజకవర్గంలోని 9, 16 , 47, 54 డివిజన్ లలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 54 వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో గౌరవ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అందులో భాగంగా డివిజన్ -9 లో 140, వార్డు -16 లో 9, వార్డు - 47 లో 80, వార్డు -54 లో 12 ఫిర్యాదులు అందగా మొత్తం 241 ఫిర్యాదులు స్వీకరించారు. అవి మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్ వీధి దీపాల ఏర్పాటు, డ్రైను కాలువల నిర్మాణం తదితర అంశాలతో పాటు నూతన పెన్షన్లు, ఇంటి స్థలాలకు పెద్ద ఎత్తున వినతులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ధర్మవరం సుబ్బారావు, షేక్ జహీర్, కువ్వారపు బాలాజీ, జోనల్ అధికారులు హిమబిందు, వాసుబాబు శ్రీనివాస రెడ్డి, భాను ప్రతాప్, నగరపాలక సంస్థ ఏఈ నరేంద్ర, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలిగిరి మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**కలిగిరి, మేజర్ న్యూస్ :** కలిగిరి సర్కిల్ సీఐ మరియు కలిగిరి ఎస్సై ఆధ్వర్యంలో ఈ రోజు కలిగిరి మండలంలోని చిన్న అన్నలూరు గ్రామం వద్ద కలిగిరి--కొండాపురం ప్రధాన రహదారిపై రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి ప్రజలకు వివరించి జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వాహనదారులు పాల్గొని పోలీసుల సూచనలను గమనించారు. అధికారులు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ పై శిక్షణ



**రాపూరు మేజర్ న్యూస్ :** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై మండలంలోని గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శిలు మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బందికి సచివాలయం సిబ్బంది తదితరులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు కే ప్రసన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం ఏవో దశరథరామిరెడ్డి, పలువురు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై తక్షణ స్పందనతో చర్యలు...





**వినియోగదారునికి సంతృప్తికర సేవలు అందించాలి..**

**సూర్య ఘర్ పథకం"పై విస్తృత ప్రచారంతో అవగాహన...**

**సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రత్యేక దృష్టి...**

**కరెంటోళ్ళ జనబాట కార్యక్రమంలో...**

**విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరు కే రాఘవేంద్రం..**

**నెల్లూరు/వేదాయపాలెం: మేజర్ న్యూస్..:** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు జిల్లాలోని విద్యుత్ సమస్యల పరిష్కారం పై దక్షిణ స్పందనతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీరు కే రాఘవేంద్రం పేర్కొన్నారు.కరెంటోళ్ళ జనబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం నెల్లూరు టౌన్ డివిజన్ అధీనంలో ఉన్న ఏకే నగర్ సెక్షన్ పరిధిలోని జ్యోతి నగర్ ప్రాంతాన్ని విద్యుత్ అధికారులతో కలిసి సూపరిండెంటింగ్ ఇంజనీరు కే రాఘవేంద్రం సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి నగర్‌లోని కొన్ని ప్రదేశాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చెట్ల కొమ్మలను తొలగించాల్సిందిగా సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పనులు ప్రారంభించే ముందు ప్రస్తుత పరిస్థితిని ఫోటోల రూపంలో నమోదు చేసి, అదే రోజు తగిన రిపేర్లు పూర్తి చేసి, అనంతరం ఫోటోలు తీసి యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లూస్ లైన్లు ఉన్నట్లు గుర్తించినవెంటనే సరిచేయాలని స్పష్టం చేశారు.జనబాట కార్యక్రమం ద్వారా నిసూర్య ఘర్ పథకం" గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందుతున్నాయా, క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా... అన్న విషయాలను స్పష్టంగా తెలుసుకొని, తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి జన బాట కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం జ్యోతి నగర్ ప్రాంతంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్న గృహ వినియోగదారుడి ఇంటిని సందర్శించి, సోలార్ ప్యానెల్స్ అమరిక, లైటింగ్ ఎరస్టర్ ఏర్పాటు, నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా కరెంట్ బిల్లులో వచ్చిన మార్పులను వినియోగదారుని అడిగి తెలుసుకున్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో ఉంచుకుని ఫీల్డ్‌లో పనిచేసే విద్యుత్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం వేళల్లోనే పనులను పూర్తి చేసి, అధిక ఉష్ణోగ్రతల సమయంలో పనులను తగ్గించుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో టెక్నికల్, నెల్లూరు టౌన్ ఆపరేషన్ డివిజన్ విభాగాలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషాద్రి బాలచంద్ర, మన్నేపల్లి శ్రీధర్.. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆకు రాతి అశోక్ , అసిస్టెంట్ ఇంజనీరు జి విజయ్ కుమార్... సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## 48వ డివిజన్లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసేందుకు స్థానిక 48వ డివిజన్ పాత మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని రామిరెడ్డి వీధి ప్రాంతంలో అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. స్థానికంగా నిర్మించిన ఓ ప్రహరీ గోడ వివాదాస్పదంగా మారడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు కమిషనర్ ఆ ప్రాంతంలో పర్యటించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడ స్థలానికి సంబంధించిన అధికారిక పత్రాలను పరిశీలించారు. డ్రైన్ కాలువలపై మెట్లు, ర్యాంపులు లాంటి ఇతర నిర్మాణాలను చేపట్టకుండా నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశించిన ఆస్తిపన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని వార్డు సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇంతియాజ్, స్థానిక సి.ఐ.నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాధరావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఫ్లాట్ ను సందర్శించి పూర్తి వివరాలు సేకరించాలి

**అడిషనల్ కమిషనర్ హిమబిందు**



**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సెన్సెస్ ట్రైనింగ్ ఆఫీసర్ రాజగోపాల్ రెడ్డి, స్వర్ణ గ్రామ వార్డు అదనపు కమిషనర్ హిమబిందు సెన్సస్ ఆఫ్ ఇండియా 2027 గురించి గూడూరు, నెల్లూరు మండల సర్వేయర్లకు, టి.పి.బి.ఓ లకు అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మే నెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు జరిగే ఇంటింటి జన గణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

జనగణన సమయంలో అపార్ట్మెంట్లలోని ప్రతి ఒక్క ఫ్లాటును సందర్శించి పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. బౌండరీల ఎన్యుమరేషన్ సరిగా నిర్వహించాలని, బౌండరీల ప్రకారము ఎక్సెల్ ఫార్మేట్ మ్యాప్ షీట్లు సీఎం అప్లికేషన్స్ ద్వారా డిజిటల్ లాంగిట్యూడ్ లాటిట్యూడ్ మ్యాప్స్ కనబరచమని సూచించారు. అలాగే హౌస్ హోల్డ్ బ్లాక్ బౌండరీస్ యాడ్ చేయాలని, డ్రాఫ్ట్ రికార్డ్స్ కూడా పూర్తి చేసి అప్లోడ్ చేయుటకు రెడీ చేయాలని సూచించారు. ఒక వార్డుకు 20 నుంచి 65 ఎన్యుమరేషన్ బ్లాక్ ఉండవచ్చునని, హౌస్ హోల్డ్ బ్లాక్ రికార్డ్స్ రెడీ చేయాలని సూచించారు. హౌస్ హోల్డ్ బ్లాక్ ప్రజెంటేషన్ పని హౌస్ వైల్డ్ బ్లాక్ రెడీ చేసుకోవాలని ఈ సమీక్ష సమావేశము పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నిర్దేశాల మేరకు డిజిటల్ వర్క్ పూర్తి చేయాలని అదనపు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ ఇంచార్జ్ రఘునాధరావు, గూడూరు, నెల్లూరు మండల సర్వేయర్లు, నెల్లూరు నగర పాలక సంస్థ టి.పి.బి.వో లు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ప్రధమ మాసశివరాత్రి వేడుకలు

**వందలాది మంది భక్తులతో కిక్కిరిసిపోయిన బుగ్గ**



**రాపూరు మేజర్ న్యూస్ :** రాపూరు మండలం అకిలవలస గ్రామ శివారు ప్రాంతంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ బుగ్గేశ్వర స్వామివారి దేవస్థానంలో మంగళవారం ప్రధమ మాసశివరాత్రిని పరిష్కరించుకొని శ్రీబుగ్గేశ్వర స్వామివారికి ఉదయం 7-30 గంటలకు నుండి పంచామృతా భిషేకములు, హోమం, మహాపూర్ణాహుతి, ఉదయం 11 గంటలకు శివ పార్వతుల కళ్యాణము మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం మధ్యాహ్నం 1గంటలకు పల్లకిసేవ, సాయంత్రం 5 గంటలకు అకిలవలసలో గ్రామోత్సవం కనుల పండవుగా నిర్వహించారు. ప్రధమ మాసశివరాత్రి మహా యజ్ఞ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా దేగా నరసారెడ్డి, అమరావతి, దేగా వెంక టేశ్వర్లురెడ్డి, జమున, దేగా శివప్రసాద్ రెడ్డి, హిమాజ, కొండూరు వెంకట రామిరెడ్డి, కళ్యాణి, కొండూరు రమేష్ రెడ్డి, శ్రీదేవి, కొండూరు చంద్రా రెడ్డి, జ్యోతి, పందిపాటి శైలజ తదితరులు వ్యవహరించారు. వందలాదిమంది భక్తులు కార్యక్రమములో పాల్గొని శ్రీస్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైనారు. శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు వందలాదిగా విచ్చేసిన భక్తులకు శ్రీ శ్రీ బుగ్గేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ప్రత్యేక డ్రైవ్ లో పన్ను వసూలు కార్యక్రమాన్ని చేపట్టిన

### మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్.



కావలి మేజర్ న్యూస్: కావలి మున్సిపాలిటీ లో నీటి పనులు, ఇంటి పనులు బకాయిలు పెరిగిపోవడంతో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అదే క్రమంలో మంగళవారం స్థానిక బుడగంట కాలనీలో నీటి పన్ను కట్టని వారి ఇంటికి కుళాయిను నిలిపివేయడం జరుగుతుందని అక్కడ నివసిస్తున్న ప్రజలను పిలిపించి గృహ యజమానులకు చెప్పడం జరిగింది . అదేవిధంగా ఇంటి పన్ను మరియు నీటి చార్జీలు బకాయిలు ఉన్నవారు వెంటనే పురపాలక సంఘ మునకు లేదా స్వర్ణ వార్డు సచివాలయాల ఆన్లైన్ నందు జమ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూపీహెచ్‌సీని తనిఖీ చేసిన అడిషనల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ ఖాదర్ వలీ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం అడిషనల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ ఖాదర్ వలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్‌లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజూ నిర్వహించే పరీక్షల వివరాలను, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఎటువంటి పెండింగ్ ఉండకూడదని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిణి డాక్టర్ అస్మా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు లక్షల భీమా చెక్కు పంపిణీ చేసిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్** :రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి మరియు ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం ఒకే మృతుడి కుటుంబానికి టిడిపి భీమా 5లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఆత్మకూరు రూరల్ మండలం నువ్వూరుపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దొగ్గల నరసింహారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించినందున టీడీపీ సభ్యత్వం వలన 5 లక్షల ప్రమాదభీమా అందించడం జరిగింది. దీనికి మంత్రి వర్యులుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. దీనికి కృషి చేసిన ఆత్మకూరు టీడీపీ అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి కి, నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కేతా విజయభాస్కర్ రెడ్డి కి మరియు ఆత్మకూరు మండల యూనిట్ ఇంచార్జి కొండ్రెడ్డి రమణారెడ్డి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమం లో నువ్వూరుపాడు టీడీపీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి పాల్గొన్నారు.

## పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



వింజమూరు మేజర్ న్యూస్ : పరాభవన సంవత్సర నూతన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పరాభవన సంవత్సర పంచాంగాన్ని పంచాంగ కర్త జెవిఎన్వి స్రవంతి ఎంపీడీవో కే శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో కే రామారావు ల చే ఆవిష్కరింప చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సంతోషాలని ప్రశాంతిని నూతన ఉగాది పరాభవ నామ సంవత్సరం ప్రజలకు కలిగించాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో తులతూగాలని శాంతి సౌభాగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# ఆత్మకూరులో విస్తరిస్తున్న ప్రకృతి వ్యవసాయం







**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో క్రమేణా ప్రకృతి వ్యవసాయం విస్తరిస్తోంది. ప్రకృతి వ్యవసాయం రైతులకు బహుళ ప్రయోజనకరమని ప్రకృతి వ్యవసాయ విధానం విభాగం అధికారులు పదేపదే అవగాహన కల్పిస్తుండగా నాలుగేళ్లుగా పరిశీలిస్తుంటే ఆత్మకూరు ప్రాంతంలో ఈ సాగు బాగా విస్తరిస్తోంది. స్వల్ప వ్యయం అధిక దిగుబడులను పొందుతుండడం, రసాయనక ఎరువులు, పురుగుమందులు లేకుండా ప్రకృతి సిద్ధమైన వాటితో పంటలు కూరగాయలు ఆకుకూరలు సాగు చేయడంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తుందని పలు రైతులు ప్రకృతి వ్యవసాయం పట్ల ఆకర్షితులవుతున్నారు. 2025 కు సంబంధించి న రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం వలన పంటల సాగుకు వ్యయం తగ్గుతుందని, నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తుల లభిస్తాయని గిట్టుబాటు ధర లభిస్తుందని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం గురించి సిబ్బంది ముమ్మరంగా వివరిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు. రైతులతో కలిసి క్షేత్ర పరిశీలన గావించి అవగాహన కల్పించడంతోపాటు ప్రకృతి వ్యవసాయంకు సంబంధించిన ఎరువుల ప్యాకెట్లను విత్తనాలను కూడా రైతులకు పంపిణీ చేస్తున్నారు. పంటల సాగులో అధిక పెట్టుబడులు పెట్టి రసాయనక ఎరువులు పురుగుమందులు వినియోగించి ఆశించిన మేరకు వ్యవసాయంలో ఫలితం లేని పరిస్థితిలో ప్రకృతి వ్యవసాయం అత్యంత ప్రయోజనకరమని చెబుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయ విధానాల అవలంబిస్తే రైతులకు లాభసాటిగా ఉండడమే కాకుండా అత్యంత ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయని చెబుతున్నారు. జీవామృతాలను స్వతహాగా తయారు చేసుకుని పండ్ల తోటలో పిచికారి చేస్తే చీడపీడల నివారించవచ్చని అధికారులు చెబుతున్నారు. జీవామృతం తయారు చేసుకొని ఎకరాకు 40 కేజీలు వినియోగిస్తే ఏడాది పాటు పచ్చదనం కప్పి ఉంచుతుందని, భూమిలో కార్బన్ శాతం పెరిగి కలుపు నిర్మూలన జరుగుతుందని చెబుతున్నారు. వేప గింజల ద్రావణాన్ని పిచికారి చేస్తే తెగుళ్లను వ్యాపింప చేసే పురుగులు నివారించవచ్చు అంటున్నారు. ప్రకృతి వ్యవసాయం వలన రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందని, వేప, కానుగ, ఆముదం, నేరేడు, సీతాఫలం వంటి ఐదు రకాల ఆకులతో బ్రహ్మాస్త్రం తయారుచేసి పంటలకు వినియోగిస్తే పురుగుల నివారణ జరుగుతుందని, పంటలకు బలం చేకూర్చే జనుములు, జీలుగులు తదితర 25 రకాల విత్తనాలు సమకూరుస్తూ వాటిని పచ్చిరొట్ట ఎరువులుగా వినియోగించుకోవాలని చెబుతున్నారు. కోడిగుడ్డు నిమ్మరసం కలిపిన మిశ్రమంతో సహా బెల్లం ద్రావణం అగ్ని అస్త్రం బ్రహ్మాస్త్రం, జీవామృతం మూత్రం కలిపిన మిశ్రమం ఇంగువ ద్రావణం తదితరాలను తయారు చేసే విధానాలు ఉపయోగాలు గురించి సంబంధిత సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయం గురించి ప్రోత్సహిస్తున్నారు. దాంతో ఆత్మకూరు ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయం విస్తరిస్తుంది.



## ఏపీలో వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ కింద 99 రకాల ఉత్పత్తులు గుర్తింపు

**- లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్రమంత్రి సమాధానం**



నెల్లూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో గుర్తించి, ప్రోత్సహించిన 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' ( ఓ.డి.ఓ.పి) వస్తువుల వివరాలు, ఈ స్కీమ్ కింద ఖర్చు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు లోక్ సభలో మంగళ వారం ఆయన పలు అంశాలపై ఆరా తీశారు. గత అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో రాణిజ్యా ఉత్పత్తుల అమ్మకం ద్వారా ఆర్జించిన మొత్తం ఆదాయం, కల్పించిన ఉపాధి పై ప్రశ్నించారు. ఇందులో నిమగ్నమైన పారిశ్రామికవేత్తలకు, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలకు, అందించిన మద్దతు, గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా, నెల్లూరు జిల్లాలలో ఓ.డి.ఓ.పి సంబంధిత వ్యాపారాభివృద్ధి అమలు కోసం వినియోగించిన మొత్తం నిధులపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' (ఓ.డి.ఓ.పి) అనేది అన్ని ప్రాంతాలలో సంపూర్ణ వృద్ధిని సాధించేందుకు, దేశంలోని ప్రతి జిల్లా నుండి కనీసం ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి, దానికి బ్రాండింగ్ చేసి, ప్రోత్సహించే లక్ష్యంతో పరిశ్రమల ప్రోత్సాహక మరియు అంతర్గత వాణిజ్య శాఖ ( డి.పి.ఐ.ఐ.టి) చేపట్టిన ఒక కార్యక్రమమన్నారు. ఓ.డి.ఓ.పి ఉత్పత్తుల ఎంపికను ఆయా రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంత (యు.టి) ప్రభుత్వాలు చేపడతాయనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 26 జిల్లాల నుండి 99 ఉత్పత్తులను గుర్తించిందన్నారు. అందులో నెల్లూరు జిల్లా నుంచి ఉదయగిరి చెక్క నగిషీ వస్తువులు, పాటూరు కాటన్ సిల్క్ సారీస్ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారం మేరకు నెల్లూరులో పాటూరు చీరల ద్వారా గత ఐదేళ్లలో మొత్తం 52.50 కోట్ల వ్యాపారం జరగగా.. 2850 మందికి ఉపాధి లభించిందని చెప్పారు. ఈ పథకం కింద 42.50 కోట్ల వాణిజ్యం జరిగిందన్నారు. చేనేత, వస్త్ర ఉత్పత్తుల కోసం, రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఎగ్జిబిషన్లు, ఇ-కామర్స్ ఒ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఎక్స్పోర్ట్, సోషల్ మీడియా ఒ బొటిక్ భాగస్వామ్యాల ద్వారా, ముఖ్యంగా ఉప్పాడ జామ్దాని, వెంకటగిరి కాటన్ చీరలు, పొందూరు ధోతీ ఒ షర్టింగ్స్, మదనపల్లె సిల్క్ చీరలపై ప్రత్యేక దృష్టి సారించి, రాణిజ్యా ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను అందిస్తోం దని చెప్పారు. ఈ కార్యక్రమం కింద సుమారు 30% మహిళా పారిశ్రామికవేత్తలకు రూ.35.52 కోట్ల మొత్తం కేటాయించబడింద న్నారు. గత ఐదేళ్లలో ఓ.డి.ఓ.పి కింద రాష్ట్రవ్యాప్తంగా 15841 మంది లబ్ధిదారులకు 118.40 కోట్ల ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఇక నెల్లూరు జిల్లాలో 762 మందికి 6.25 కోట్ల లబ్ది కలిగిందని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఓ.డి.ఓ.పి ఉత్పత్తులకు సంబంధించి ఎటువంటి నిధులు కేటాయించలేదని, అయినప్పటికీ, వ్యాపార ప్రదర్శనలను ప్రోత్సహించడానికి, విస్తరించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చేనేత మరియు వస్త్ర పరిశ్రమల శాఖ ద్వారా అన్ని రాణిజ్యా చేనేత ఉత్పత్తులకు ప్రత్యేక స్టాల్ కేటాయింపులు చేస్తోందని పేర్కొన్నారు.

## స్పందించిన ఆర్.టి.సి అధికారులు

### కొండాపురం బస్టాండ్ పరిసరాల్లో శుభ్రత చర్యలు






**కొండాపురం, మేజర్ న్యూస్ :** ఆర్.టి.సి బస్టాండ్ పరిస్థితులపై నిన్న సూర్య పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందనగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. ఇటీవల ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి కొండాపురం బస్టాండ్‌ను సందర్శించి ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈ రోజు బస్టాండ్ పరిసరాల్లో ఉన్న చెత్త, జంగిల్‌ను పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమాన్ని స్థానికంగా బీజేపీ మండల అధ్యక్షుడు జడపల్లి మహేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. బస్టాండ్ చుట్టుపక్కల పెరిగిన మొక్కలు, చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రంగా మార్చారు. ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్థానికులు కూడా ఈ మార్పుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# విఆర్ మున్సిపల్ స్కూల్లో ఉగాది, రంజాన్ ముందస్తు వేడుకలు





**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీ.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో మంగళవారం ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు సీనియర్ పి డి గురు ప్రసాద్, ఏఓ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
వీ.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్, నెల్లూరు, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కోసం ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలను సాంస్కృతిక ఆనందంతో నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటకాలు, స్కిట్స్ ద్వారా ఉగాది, రంజాన్ ఉత్సవాల ప్రాధాన్యతను ప్రతిబింబించారు. విద్యార్థులు అలంకరణలు, శుభాకాంక్షా కార్డులు, పోస్టర్లు తయారు చేసి ఉగాది -- తెలుగు నూతన సంవత్సరం, రంజాన్ -- ముస్లిం సమాజంలో ఆధ్యాత్మికత నెలవు వంటి సాంప్రదాయాలను గౌరవంతో ప్రదర్శించారు. ఈ వేడుకలు సామూహిక ఐక్యత, సాంస్కృతిక అవగాహన, సృజనాత్మకతను పెంపొందించడానికి లక్ష్యంగా ఉన్నాయి. హెడ్‌మాస్టర్ టి. వెంకట్రావు, వైస్ ప్రిన్సిపల్ టి. లక్ష్మీ నారాయణ సభకు ప్రసంగించి, ఉత్సవాలను ఐక్యత, సంతోషం, పరస్పర గౌరవంతో జరపడం ముఖ్యమని ఉద్దేశించారు.
అధ్యాపకులు విద్యార్థులను వేడుకలను సమర్థవంతంగా, విద్యాసంబంధితంగా నిర్వహించడంలో మార్గనిర్దేశం చేశారు. వేడుకలు మిఠాయిల పంపిణీ, పరస్పర శుభాకాంక్షలు, స్మరణీయ ఫోటోలు తీసుకోవడంలో ముగిసాయి. ఇవి స్కూల్ కమ్యూనిటీకి శాశ్వత గుర్తుగా నిలుస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు.

# మక్కెనవారి పాలెంలో విపిఆర్ నేత్ర కంటి వైద్య శిబిరం







**కొండాపురం, మేజర్ న్యూస్ :** కొండాపురం మండలం సాయిపేట పంచాయతీ పరిధిలోని మక్కెనవారి పాలెం, వేలాటూరివారిపాలెం గ్రామాల్లో విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సోమవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష స్వగ్రామమైన మక్కెనవారి పాలెంలో విపిఆర్ నేత్ర మొబైల్ వాహనం చేరుకోగా ఆ వాహనాన్ని డెకరేషన్ చేసి భారీ సంఖ్యలో మహిళా మణులు గ్రామస్తులతో దిష్టి తీపించి, ఆమె భర్తతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు సేవా దృక్పథంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పల్లె ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఐదు మండలాల్లో శిబిరాలు నిర్వహించి, ప్రస్తుతం కొండాపురం మండలంలో కార్యక్రమం కొనసాగు తోందన్నారు. సాయిపేట పంచాయతీ పరిధిలోని మక్కెనవారి పాలెం, వేలాటూరివారిపాలెం గ్రామాల్లో మొత్తం 392 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 250 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేక కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఈ మొబైల్ వైద్య వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అలాగే పల్లె ప్రాంతాల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని విపిఆర్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ తన సొంత నిధులతో మజ్జిగ ప్యాకెట్లు, పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్ల నిర్మాణం

**• సైడ్ కాలవలు శూన్యం • కక్షా..వివక్షా....**



ఆత్మకూరు. మేజర్ న్యూస్: దశాబ్ద కాలంగా అరిచి గీ పెట్టగా సిమెంట్ రోడ్లు నిర్మించారు. సైడ్ కాలువలు ఏర్పాటు చేయలేదు. ఆ కాలనీకి మురుగునీరు ఎటు వెళ్లలేని పరిస్థితి. దాంతో అనారోగ్య వాతావరణంలో కాలం గడుపుతు న్నారు. సిమెంట్ రోడ్లు ఎలాగో వేసి ఐదేళ్లు దాటింది. సైడ్ కాలవలకు మరో దశాబ్దం వేసి చూడాల్సిందేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇది పాలకుల కక్ష లేక వివక్ష అని కాలనీవాసులు ప్రశ్నిస్తూ ఉంటారు. అయినా స్పందించే పరిస్థితి లేనేలేదు. ఈ కాలనీ ఆత్మకూరు పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న నువ్వురుపాడు బస్టాండ్ వద్ద ఉన్న అరుంధతియ కాలనీ. అందరూ ఎస్సీలే. ఎప్పుడు అడిగినా నిధులు కొరత అంటుంటారు. ఎస్సీ ఎస్టీ నిధులు అంటారు, ఉపాధి హామీ నిధులు అంటారు కానీ ఈ కాలనీకి మాత్రం మోక్షం కలగడం లేదు. స్వచ్ఛత, పరిశుభ్రత, వ్యక్తిగత పరిసరాలు, మన ఊరు మన పరిశుభ్రత, స్వచ్ఛ సంకల్పం అనేక కార్యక్రమాల పేర్లతో నిర్వహిస్తుండే ప్రభుత్వం అనేక దపాలు కాలనీవాసులు అరిచి గీపెడుతున్నా, పత్రికలు ఘోషిస్తున్న పట్టించు కునే నాధుడే కరువయ్యారు. ఈ కాలనీ పట్ల కక్ష చూపిస్తున్నారా వివక్ష పాటిస్తున్నారా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలనీలో రోడ్లు అధ్వానంగా సైడు కాలవల్లేకుండా వారు దుర్గంధం మధ్య జీవనం సాగిస్తుండేవారు. ఏడేళ్ల క్రితం కాలనీలో సిమెంట్ రోడ్లు నిర్మించారు. కానీ సైడ్ కాలువలు మాత్రం ఏర్పాటు చేయలేదు. దాదాపు 40 కుటుంబాలు ఎస్సీలు అక్కడ నివాసాలు ఉంటున్నారు. అప్పటికి రోడ్డు అంచనా కొంతమేరకు వారే కాలువలు తవ్వుకున్నారు. ఈ కాల నీకి తూర్పు దక్షిణం రెండువైపులా పంట పొలాలు ఉన్నాయి. అటు మురుగు నీరు వెళ్లే పరిస్థితి లేదు. పడమర వైపు ఎత్తు కావడంతో నీరు వెళ్లే పరిస్థితి లేదు. ఉత్తరం వైపు ఆత్మకూరు -సోమశిల మార్గం అంచున పెద్దకాలువ ఉంది. కాలనీలో సైడుకాలువలు నిర్మించి ఆ నీటిని ఉత్తర వైపు కాలువ లోకి మళ్ళిస్తే వారికి దుర్గంధం బెడద తగ్గుతుంది. కాలనీలో మురుగునీరు నిల్వ ఉంటూ తరచూ జ్వరాలు శోకడం గతంలో ఒకే ఏడు ఐదారు మందికి డెంగ్యూ సోకడం నెల్లూరు చెన్నైలకు వెళ్లి చికిత్సలు చేయించుకున్నారు. మురుగునీరు ఎటు వెళ్లే పరిస్థితి లేని విషయంలో గతంలో అనేక మంది ప్రజా ప్రతినిధులకు అధికారులకు నాయకులకు వారు విన్నవించినా ఏమాత్రం ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు పాలకులు నాయకులు స్పందించి కాలనీలో పరిస్థితి పరిశీలించాలని తగు చర్యలు తీసుకోవాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

# నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

**రాపూరు మేజర్ న్యూస్ :** దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం ప్రారంభించడం జరుగుతుందని రాపూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాపూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో బుధవారం సాయంత్రం 5 గంటలకు దివ్యాంగ శక్తి పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ శక్తి పథకం లబ్ధిదారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.



# పోలీస్ స్టేషన్ ఎదుట ప్రతినిత్యం ఇబ్బందిగా ఉన్న మలుపు

**ఆత్మకూరు. మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ఎల్లార్ పల్లి లో పోలీస్ స్టేషన్ ఎదుట మలుపు ప్రతినిత్యం వాహన కారులకు అత్యంత ఇబ్బందికరంగా ఉంటూ ప్రమాదకర పరిస్థితి కలుగుతుంది. ఎల్ ఆకారపు మలుపు కాగా రోడ్లు వెడల్పుగా లేనందున అక్కడ వాహనాలు ఎదురుగా వచ్చిన సమయంలో వాహనాల డ్రైవర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతూ ఉండటంతో పాటు ద్విచక్ర వాహనకారులు పాదచారులు ప్రమాదకర పరిస్థితి ఎదుర్కొంటున్నారు. మలుపు పెద్దది కాగా అక్కడ వాహనాలకు అనుకూలంగా రోడ్డు నిర్మించలేదు. మలుపుకు ఒకవైపు కాలువ ఉండగా ఆ కాలువపై రోడ్డును విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆవల వైపు రోడ్లు మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రతినిత్యం అక్కడ వాహనాలు ఎదురు నిలిచి డ్రైవర్లు ఇబ్బంది పడుతుండగా ట్రాఫిక్ స్తంభిస్తుంది. ఇంతటి ఇబ్బందికర పరిస్థితి కలిగిన ఈ మార్గంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు నిత్యం ప్రయాణాలు సాగిస్తుంటారు. ఇబ్బందిని చూస్తుంటారు. కానీ ఎవరికి కూడా ఈ పరిస్థితిని చక్కదిద్దాలని ఇబ్బందులు తొలగించాలని ఆలోచన రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా స్పందించి ఈ మలుపు వద్ద రోడ్డు విస్తరించి వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద షెల్టర్ నిర్మించాలి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** నెల్లూరు -ముంబై జాతీయ రహదారిపై ఆత్మకూరు సమీపంలోని ఏఎస్పేట క్రాస్ రోడ్డు వద్ద ఒక బస్ షెల్టర్ నిర్మించాలని జనాలు పదేపదే కోరుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఏఎస్ పేటలో శ్రీశ్రీశ్రీ ఖాజా రహమ తుల్లా నాయబ్ రసూల్ దర్గా ఉండడంతో ప్రముఖ యాత్ర కేంద్రంగా ఉంటూ ప్రతి శుక్రవారం వందలాదిగా, ఏడాదికొక దపా జరిగే గంధ మహోత్సవం సందర్భంగా లక్షలాదిమంది ప్రయాణికులు విచ్చేస్తుంటారు. అది కాక మండల కేంద్రం కావడంతో గ్రామాల నుండి పలువురు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అది కూడలి కావడంతో బస్సులు మారే ప్రయాణికులు అక్కడ వేచి ఉండేందుకు బస్ షెల్టర్ నిర్మించాలని పదే పదే ప్రయాణికులు కోరుతూనే ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన మండల కేంద్రంలోని ఏఎస్ పేటకు రాకపోకలు సాగించే ప్రయాణికుల కోసం ఒక బస్సు షెల్టర్ నిర్మించేందుకు ప్రాధాన్యత క్రమంలో సంబంధిత అధికారులు స్పందించాలని చర్యలు తీసుకోవాలని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

నెల్లూరు/బారకాసు: మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాప్ లీగ్స్-2026లో భాగంగా నెల్లూరు జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు మరియు ఎంపికలు ఈ నెల 24 మార్చి 2026న నిర్వహించబడనున్నాయి. ఈ పోటీలు నెల్లూరులోని ఏ.సి. సుబ్బారెడ్డి క్రీడా సముదాయం వద్ద జరుగుతాయి. 35 సంవత్సరాలు పైబడిన వారు మరియు 45 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలు పాల్గొనవచ్చు.
**పోటీలు:** 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు పరుగులు, దీర్ఘ దూకుడు, ఎత్తు దూకుడు, గుండ్రం విసురు, చక్ర విసురు, ఈటె విసురు మరియు 4ఐ100 మీటర్ల సమూహ పరుగుపందెం. పాల్గొనదలచిన క్రీడాకారులు ముందుగా శాప్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా మొబైల్‌లోని క్రీడ యాప్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన వారు మాత్రమే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారు. మరిన్ని వివరాలకు: 8886228444, 9966192017.

# విద్యుత్ వినియోగంలో.. జాగ్రత్తలు పాటించాలి..

- తడి చేతులతో స్విచ్ వేయరాదు.
- ఏసి.. ఫ్రిడ్జ్.. కూలర్.. ఫ్యాన్.. వాడకాలు తగ్గించాలి.
- పొదుపు చర్యలు పాటించాలి.
- నెల్లూరు రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎల్ ప్రసాద్

**నెల్లూరు/వేదాయపాలెం మేజర్ న్యూస్ :** ప్రజల నిత్యవసరంలో ప్రధాన భాగమైన విద్యుత్ వినియోగంలో తగు జాగ్రత్తలు పాటించాలని నెల్లూరు రూరల్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎల్ ప్రసాద్ సూచించారు. మంగళవారం ఆయన టెలి కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్.. అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవల పై మార్గదర్శక నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన లోపం వల్ల తడిచేతులతో స్విచ్ లు.. మోటార్లు..ఇతర విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం ప్రమాదాలకు దారి తీస్తాయని.. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంతవరకు ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత వేసవి సీజన్లో ఉష్ణోగ్రతలు రెట్టింపు అవుతున్న నేపథ్యన ఏసీలు. ఫ్లీజ్ లు.. కూలర్లు.. ఫ్యాన్లు ఇతర కరెంటు పరిసరాల వాడకం గణనీయంగా పెరుగుతోందని.. ఫలితంగా విద్యుత్ కు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంతవరకు ఏసీ కూలర్ ఫ్లీజ్ ఫ్యాన్ల వినియోగాన్ని తగ్గించుకోవాలని.. అందుకు ప్రత్యామ్నాయంగా కిటికీలు.. తలుపులు. తెరిచి ఉంచడం వల్ల స్వచ్ఛమైన గాలితో హాయిగా ఉపశమనం పొందే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోకేటి సత్ సంకల్పంతో జారీచేసిన ఆదేశాలు.. జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు కే రాఘవేంద్రం నిర్దేశిత మార్గదర్శకాలతో చేపడుతున్న కరెంటోళ్ళ జనబాట కార్యక్రమం ద్వారా నెల్లూరు రూరల్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సెక్షన్ల లో సమస్యలు గుర్తించడంతోపాటు చర్యలతో పరిష్కరిస్తున్నామని.. సమస్యల పరిష్కారంలో అధికారులు సిబ్బంది చూపుతున్న చొరవ పట్ల సంతృప్తితో హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ వాడటం వల్ల గృహ వినియోగదారులకు కలిగే ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మన విద్యుత్ పంపిణీ సంస్థ అభివృద్ధి మనందరి బాధ్యత అన్న నినాదంతో ముందుకెళుతున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్.. అసిస్టెంట్ ఇంజనీర్లు.. సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో సమర్థవంతమైన పనితీరును కనపరుస్తున్నారని.. ఫలితంగా సమస్య రహిత వాతావరణంలో నాణ్యమైన..నిరంతర విద్యుత్ సరఫరాతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు మార్గం సుగమమం అయ్యిం దన్నారు. ప్రస్తుత వేసవి సీజన్ నేపథ్యంలో ట్రాన్స్ ఫార్మర్ల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని ఇదే క్రమంలో లో వోల్టేజీ.. విద్యుత్ అంతరాయాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ పంపిణీసంస్థ మునుగ డలో పిల్లర్స్ లా చేతన అందిస్తున్న వినియోగదారులకు సంతృప్తికర సేవలందించడమే లక్ష్యంగా ఎంచుకొని అందుకు అనుగుణమైన ప్రత్యక యాక్షన్ ప్లాన్ తో ముందుకెళు తున్నామని అని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహం.. ఉన్నతాధికారుల మార్గదర్శకాలు.. సహచర ఇంజనీరింగ్ అధికారులు.. సిబ్బంది కృషి.. ప్రజలు వినియోగదారుల భాగస్వామ్యాలతో నెల్లూరు రూరల్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ ముత్తుకూరు పొదలకూరు రాపూరు సబ్ డివిజన్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యు ప్రభాకర్ రావు.. జువ్వి గుంట రాము..పి సుబ్రహ్మణ్యం.. యు సురేష్.. అసిస్టెంట్ ఇంజనీర్లు.. సిబ్బంది పాల్గొన్నారు.





## "రైతన్న మీకోసం" కరపత్రాల పంపిణీ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలపై అవగాహన

**కలిగిరి మేజర్ న్యూస్ :** కలిగిరి వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో "రైతన్న మీకోసం" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని వివరించారు. "స్వర్ణాంధ్ర 2047" లక్ష్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, ఆధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శేషగిరిరావు, కలిగిరి మండల కన్వీనర్ పూసాల వెంగపనాయుడు, మండల వ్యవసాయ అధికారి షేక్ జహీర్, ఏఈఓ చిరంజీవి, వీఏఏ నిఖితతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## నుడా కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలో మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఏసిబి డిఎస్పీ రామకృష్ణుడు ఆధ్వర్యంలో నెల్లూరులోని నుడా కార్యాలయానికి చేరుకున్న ఏసిబి బృందం ప్లానింగ్ విభాగంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. అక్కడ కొన్ని అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం.ఇటీవల నెల్లూరు నగర పాలక సంస్థలో రెండు రోజుల పాటూ ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పుడు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు.

## ప్రశ్నించే వారిని జైళ్లకు పంపుతారా

- జిల్లా జైల్లో ఉన్న డి సి సి బి మాజీ అధ్యక్షులు కే.సత్యనారాయణ రెడ్డిని పరామర్శించిన కాకాణి



**నెల్లూరు బాలాజీనగర్ మేజర్ న్యూస్:** జిల్లా జైల్లో ఉన్న డి సి సి బి మాజీ అధ్యక్షులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని మంగళవారం వై ఎస్ ఆర్ సీ పీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కలసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రభుత్వంపై ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారని మండిపడ్డారు. సత్యనారాయణ రెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉన్న వై ఎస్ ఆర్ సీ పీ నాయకులను, కార్యకర్తల మీద ఉద్దేశ పూర్వకంగా కేసులు పెట్టీ జైళ్లకు పంపుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించే ప్రతి వారిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. స్థానిక అధికారులకు, పోలీసులకు కూటమి నాయకులు ఏ కేసులు పెట్టాలో ఎలా సెక్షన్లు పెట్టాలో అనే విషయాలను చెబుతున్నారని ఆరోపించారు. టి డి పీ నాయకులు చేస్తున్న అకృత్యాలు ప్రతి రోజూ బయటకు వస్తున్నా సీఎం చంద్రబాబు నాయుడు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల ఎస్పీలను తాను ఒక్కటే కోరుతున్నానని, కూటమి నాయకులు చెప్పిన విధంగా కాకుండా ప్రతి ఒక్క అంశాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పోరాటం తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి నేర్పాడని, ప్రభుత్వంలో జరిగే అవినీతి అక్రమాలను తాము నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు.

## నేడే దివ్యాంగశక్తి పథకం ప్రారంభోత్సవం.



**కావలి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం దివ్యాంగశక్తి ( ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం ) బుధవారం ప్రారంభిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ డి. ఆదినారాయణ తెలిపారు . ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తారని, కావలి నియోజకవర్గ పరిధిలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఉదయం 11.30 గంటలకు కావలి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ రాజశేఖర్, జాతీయ స్థాయి దివ్యాంగ సేవా సంస్థ సక్షం జిల్లా ఉపాధ్యక్షులు, రోటరీ ఇంటర్నేషనల్ 3160 జిల్లా గవర్నర్ ఎలక్ట్ డాక్టర్ కె. మాధవరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొంటారని అయన వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, దివ్యంగుల సంక్షేమం కోసం పనిచేసే సేవాసంస్థలు, యన్జిఓల ప్రతినిధులు, దివ్యాంగ సోదరులు పాల్గొని, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు.

## కార్పొరేట్ వైద్యాన్ని గిరిజన గడపకు చేర్చిన మంత్రి నారాయణ

-గిరిజన వాడల్లో 'వైద్య యజ్ఞం' - మంత్రి నారాయణ అభయహస్తం
-మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్):** 5వ డివిజన్‌లో ముమ్మరంగా 'నారాయణ నేత్ర జ్యోతి' కంటి పరీక్షలు.రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అభయహస్తంతో నెల్లూరు సిటీలో నారాయణ నేత్ర జ్యోతి ,దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. పదోరోజు నగరంలోని 5వ డివిజన్ వైకుంఠపురంలో మంగళవారం నారాయణ 'వైద్య యజ్ఞం' కొనసాగింది. 'నారాయణ నేత్ర జ్యోతి' ద్వారా చూపు మందగించిన వందలాది మంది వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అక్కడికక్కడే నాణ్యమైన కంటి అద్దాలను పంపిణీ చేయడమే కాకుండా, కంటి ఆపరేషన్లు అవసరమైన ప్రతి ఒక్కరికీ నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో శస్త్రచికిత్సలను పూర్తి ఉచితంగా చేయిస్తూ మంత్రి నారాయణ తన ఉదారతను చాటుకుంటున్నారు. అదేవిధంగా 'నారాయణ దంత సురక్ష' పేరుతో చిన్నారుల నుండి పెద్దల వరకు దంత సమస్యలతో బాధపడే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.నారాయణ మెడికల్ కాలేజ్ వైద్యులు మంత్రి నారాయణ సంకల్పాన్ని ప్రతి ఇంటికీ చేరువ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రజల ఆరోగ్యం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న గొప్ప ఆలోచనతో మంత్రి తీసుకున్న చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మాటలకే పరిమితం కాకుండా ప్రజా నాయకుడంటే ఎలా ఉండాలో చేతల్లో చూపిస్తున్న మంత్రి నారాయణ పేద , గిరిజన ,దళిత వాడల్లో నీరాజనాలు అందుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ వైద్యకళాశాల కంటి వైద్యనిపుణులు డాక్టర్ హెప్సిభా ,డాక్టర్ కీర్తికా,దంత వైద్య నిపుణురాలు డాక్టర్ అనూరాధ ,డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర్ ,నగర అధ్యక్షుడు మామిడాల మధు ,ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శశి కుమార్, జనరల్ సెక్రటరీ హేమంత్, మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు షేక్ అబీబ్, దరిసి ప్రసాద్, రోసిరెడ్డి, వెంకటేష్, రంగయ్య,లెక్కల వెంకరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## డ్రాఫ్ట్ మెన్‌గా ప్రసాద్

**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం లో వర్క్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న బి.సి.వి.కె ప్రసాద్ కు డ్రాఫ్ట్స్ మెన్ గా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో మంగళవారం ఉత్తర్వులను కమిషనర్ నుంచి ప్రసాద్ అందుకున్నారు. విధుల పట్ల నిబద్ధత పాటించి క్రమశిక్షణగా బాధ్యతలు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ సహాయకులు శేఖర్ బాబు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పరిష్కరిస్తాం

- 2500 కోట్ల పెట్టుబడితో డిఫెన్స్ పరిశ్రమ
- మంత్రి కొల్లు రవీంద్ర



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్):** జువ్వలదిన్నె వద్ద సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ వల్ల మత్స్య కారులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నట్లయితే ప్రభుత్వం వాటిని ముందుండి పరిష్కరిస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణములో జరిగిన మత్స్యకారులు మరియు అధికారులతో ముఖా ముఖి కార్యక్రమములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత్స్యకారులు మరియు అధికారులతో సుదీర్ఘ చర్చ అనంతరం మంత్రి కోల్లు రవీంద్ర పాత్రికేయులతో మాట్లాడుతూ చాలా రాష్ట్రాలు, దేశాలు సైతం సదరు సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటుకై పోటీ పడుతున్నాయన్నారు. సమస్యలు ఏమైనా స్థానిక నాయకుల సహకారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ స్థానికులు మరియు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ సమావేశము నిర్వహించడం జరిగిందన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటు వల్ల మత్స్యకారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందిని, మత్స్య సంపద ఎక్కడ ఉన్నది, సైక్లోన్ మరియు అల్ప పీడనాల వల్ల సముద్రంలో ఇరుక్కొన్న వారిని రక్షించవచ్చని తెలిపారు. సుమారు రెండు వేల అయిదు వందల కోట్ల రూపాయల పెట్టుబడులతో 29 ఎకరాలలో డిఫెన్సు పరిశ్రమ ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఉత్సాహము, తపన నేర్చుకోవాలనే దృక్పదం ఉన్న స్థానిక యువతకు ఉపాధి అవకాశం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు 114 ఎకరాలలో హార్బరును ఏర్పాటు చేయడం జరిగిందని, ముందు చూపుతోనే అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఆకాశం ఉందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు మంచి గిరాకి ఉందన్నారు.సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ కంపెనీ చేసిన బోట్ల పరీక్షకి కేవలం 150 మీటర్లు కేటాయించడం జరిగిందని. పరిశ్రమల ఏర్పాటుకై స్థానికులు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.2014-15 లోని ముందు చూపుతో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రోత్సాహించారన్నారు. కృష్ణ పట్నం పోర్టు ఏర్పాటు ద్వారా నెల్లూరు రూపు రేఖలు మారాయన్నారు.20 పాయింట్ల పాలసి అమలు ద్వారా రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు.

శాసన మండలి సభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ సోదీర్గ పోరాటం తరువాత కృష్ణ పట్నం పోర్టుకు ప్రత్యామ్న్యాయంగా జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బరు ఏర్పడిందన్నారు. ఎక్కడా లేనివిదంగా జెట్టి మరియు మినీ హార్బరు స్థానంలో మెగా హార్బరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 288 కోట్ల రూపాయలతో హార్బరు ఏర్పాటు చయడం జరిగిందనారు. మంత్రి కోల్లు రవీంద్ర గారికి నెల్లూరులోని పోర్టుల పై, మత్స్య కారులపై మంచి అవగాన ఉందన్నారు. జువ్వల దిన్నె హార్బరును స్తానిక శాసనసభ్యులు ఆద్వర్యములో నిర్వహణ కమిటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.స్థానిక శాసన సభ్యులు కావ్య కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజికవర్గ మత్స్యకారులకు మంచి ఆస్తి జువ్వల దిన్నె హార్వారు అని కొనియాడారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెన్ ఏర్పాటు వల్ల ఎలాంటి అసౌకర్యం కలుగదన్నారు. దళారులతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ కు అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజులలో మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. 990 మీటర్ల జెట్టి తోపాటు సుమారు 1250 బొట్లు పనిచేస్తున్నాయన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీ ఏర్పాటుద్వారా జి.పి.యస్ విధానము ద్వారా మత్స్య సంపద కనుగొన వచ్చన్నారు. అంతే కాకుండా విపత్తుల సమయంలో తప్పి పోయిన మత్స్యకారులను రక్షించుకొనే అవకశం ఉంటుందన్నారు. కార్యక్రములో తొలుత మత్స్య శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హార్బరు విశేషాలను తెలియచేసారు. ఈ కార్యక్రమములో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి ,రాం గోపాల రెడ్డి, షిప్ యార్డ్ చైర్మన్ సత్య, డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత పాఠశాలను సందర్శించిన కావలి మండల రెవెన్యూ అధికారి శ్రావణ్ కుమార్

**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం సర్వే పాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా అక్కడ విద్యార్థులు పాఠశాలలో ఎలా పరీక్షలు వాయిస్తున్నారు. వారికి కావలసిన మంచినీరు ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయో స్పెషల్ ఆఫీసర్గా నియమించబడిన కావలి మండల రెవెన్యూ అధికారి శ్రావణ్ కుమార్ పాఠశాలను పరిరక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు సమతుల్యమైన పౌష్టికాహారాన్ని తీసుకొని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు బిడ్డల మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము కాకుండా, ప్రపంచంలో దొంగిలించలేని దనిది ఒక చదువు మాత్రమేనని ఆ చదువుకున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానంలో ఉండి తమ భవిష్యత్తులో సాధించవలసిన విజయాలను సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ బృందం, మరియు బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలిగిరిలో ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ రూ.1.39 లక్షల రికవరీలు




కలిగిరి,మేజర్ న్యూస్ : కలిగిరి మండలంలో ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీ ప్రక్రియ పూర్తి అయింది. డిసెంబర్ 30, 2025 నుంచి మార్చి 16, 2026 వరకు మండలంలోని గ్రామపంచాయతీలలో రూ.12,72,81,986 వ్యయంపై డిఆర్పీలు నిర్వహించిన పనులను సమగ్రంగా పరిశీలించారు.సామాజిక తనిఖీ భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించగా, మార్చి 17, 2026న కలిగిరి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని, డిపిఓ విజయలక్ష్మి, ఎంపీడీవో ప్రత్యూష, ఏపీఓ సుభాషిణి సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ రవి, డిఆర్పీలు, ఎంఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ వేతనదారులు పాల్గొన్నారు.ఈ తనిఖీల్లో భాగంగా ఉపాధి సిబ్బంది నిర్వహించిన కొలతలలో తేడాలు బయటపడడంతో మండలంలోని పంచాయతీల వారీగా మొత్తం రూ.1,39,432 మేర రికవరీలు విధించారు. ప్రజా ధన వినియోగంలో పారదర్శకతకు భంగం కలగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.సామాజిక తనిఖీల ద్వారా ప్రజా నిధుల వినియోగంపై బాధ్యత పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# గురివిందపూడిలోఎమ్మెల్యే సోమిరెడ్డి చే వాటర్ ట్యాంక్ ప్రారంభం

సిమెంట్ రోడ్డు కు శంకుస్థాపన



**మనుబోలు.మేజర్ న్యూస్ :** గురిందపూడి హై స్కూల్ కి స్తలం ఇస్తే వారి పేరుపెడతామని వారి పేరు చిరస్థాయిగా ఉండిపోతుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. మండలంలోని గురి విందపూడిలో గ్రామంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సిమెంట్ రోడ్డు వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం చేసి హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపి స్కూల్ హై స్కూల్ గా మార్చాలని దాతలు హై స్కూల్ కి స్థలం ఇవ్వాలని పిలుపునిచ్చారు తాము అధికారంలోకి రాగానే ముత్తుకూరు వెంకటాచలం పొదలకూరు మనుబోలు గ్రామాలలో జాబ్ మోళ్ళాలు పెట్టి ఇంతవరకు 1400 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని సోమిరెడ్డి చెప్పారు. గత ప్రభుత్వంలో జాబు లేదు మేళ్లం లేదని విమర్శించారు.ఆయన మేళ్లం ఆయనే వాయించుకుంటున్నారని సోమిరెడ్డి హేళన చేశారు అనేక కంపెనీలు వచ్చి అర్హత అన్న నిరుద్యోగులను సెలెక్ట్ చేసి వాళ్లకు ఉద్యోగాలు ఇస్తారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ముందుగా ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు సూచన మేరకు మనుబోలు మండలం గురివిందపూడి ఉన్నత పాఠశాలను సందర్శించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డొక్కా సీతమ్మ



మధ్యాహ్న భోజన పథకంలో చిన్నారులకు అందిస్తున్న భోజనచేసి నాణ్యత రుచి చూసారు. అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేసారు సన్నబియ్యంతో వడ్డిస్తున్న అన్నం, పులిహోర తదితర ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తంచేశారు స్కూలుకు వచ్చేందుకు ఉచితంగా సైకిళ్లు అందజేయడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలియజేసిన విద్యార్థినులుఅందరూ బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించిన సోమిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మన్నెమాల సమతా రెడ్డి. ఏం సి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య. కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు. ఆ గ్రామ టిడిపి నాయకులు మన్నెమాల సుధీర్ రెడ్డి చెన్నూరు సుధీర్ రెడ్డి. సర్వేపల్లి శివకుమార్. మన్నెమాల శ్రీహరి రెడ్డి మన్నెమాల వసంత కుమార్ రెడ్డి. అన్నా రెడ్డి సుబ్బారెడ్డి. మోమిడి ప్రసాద్ ఇసనాక విజయ శేఖర్ రెడ్డి.. మన్నెమాల శశిధర్ రెడ్డి. చేవూరి ఓసూరయ్య. ఆడి పూడి శ్రీహరి రెడ్డి. యం. పి. డి. ఓ. జల జాక్షి. ఏ. ఇ. లు. పి. అనిల్ కుమార్. కసనా నాయక్. శరత్. సి సి. లు. ప్రసన్న. వి. ఓ. ఏ. ఉప్పు ప్రసునా కలికి వేణు గోపాల్ రెడ్డి. టి. శ్రీధర్ రెడ్డి. టి. వెంకు రెడ్డి. కె. సునీల్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్ :** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీవో పావని పేర్కొన్నారు. ఆమె మంగళవారం ఉదయగిరి పెద్దచెరువు,చిన్న చెరువు, ఆనకట్ట , ను పరిశీలించారు. అలాగే మండలంలోని శకునాలపల్లి, దాసరపల్లి, లో చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ చెరువులో నీటిమట్టం పెరిగి భూగర్భ జలాలు పెంపొందే ల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో మోహన్ రావు, ఏపీఓ ఉమామహేశ్వరరావు, వీఆర్వో మాలకొండయ్య, ఈవో కరీముల్లా, నాయకులుతుమ్మల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి పై శిక్షణ.

**వింజమూరు మేజర్ న్యూస్ :** వింజమూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన గ్రామాల సుస్థిర అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2030 మార్చినాటికి గ్రామాలు సుస్థిర అభివృద్ధి వైపు ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించిందని ఆయన తెలియజేశారు. సుస్థిర అభివృద్ధిలో భాగంగా ప్రస్తుత,భవిష్యత్తు తరాలు అవసరాలను తీర్చే విధంగా, గ్రామలలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచట, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఇందిరా క్రాంతి పథకాల ద్వారా ఉపాధి కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుంటాయన్నారు. పేదరికం నిర్మూలించడం, ఆకలి బాధలను నియంత్రించి మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం, ఆరోగ్య సంరక్షణ, జీవన ప్రమాణాలు పెంపొందించడం వలన గ్రామాలు సుస్థిర అభివృద్ధి వైపు ఉంటాయని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రామారావు, సచివాలయం సిబ్బంది,వెలుగు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ తోఫా చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**– అక్కంపేటలో అమీర్ భాషా ఆధ్వర్యంలో కార్యక్రమం.**



**మనుబోలు. మేజర్ న్యూస్.:** తాను ఎమ్మెల్యే తర్వాత నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేస్తున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. మండలంలోని అక్కంపేట గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకులు తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎస్కే అమీర్ భాష ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలో భాగంగా మంగళవారం 500 మంది మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. గుజరాత్ నుండి తెప్పించిన విలువైన చీరలను సభలో చూపించి అల్లా ఆశీస్సులు అమీర్ భాషకు ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నిరుపేద మహిళలకు చీరలు ఇవ్వడం మంచి పరిణామమనే అమీర్ భాషను అభినందించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు తీస్తుందని చెప్పారు. ముఖ్యంగా ముత్తుకూరు మండలంలో సిఎస్ఆర్ నిధులు సేల్ కంపెనీ సహకారంతో అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. ఏడు కోట్లతో చేసిన అభివృద్ధి పనులను వివరించారు అలాగే మహిళల కోసం కుట్టు మిషన్ సెంటర్ లో ఏర్పాటు చేశామని తెలిపారు నియోజకవర్గంలో 1840 సైకిళ్లు 8. 9. తరగతుల బాలికలకు పంపిణీ చేశామని వివరించారు. అక్కంపేటలో అడుగడుగున ఎమ్మెల్యే కి స్వాగతం చెప్పే ఫ్లెక్సీలు పెట్టారు. పార్టీ నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో టిడిపి అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య. కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్ధిని మస్తాన్ నాయుడు. టిడిపి నాయకులు తిక్కవరపు శ్రీధర్ రెడ్డి సర్పంచ్ వెంకు రెడ్డి. లక్ష్మీ నరసింహ పురం నీటి సంఘం అధ్యక్షులు కార్యావుల మధు నాయుడు . తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజా గౌడ్. సాని వెంకటరమణయ్య. ఎస్ కె. జమీర్. ఎస్. కె. ఖాదర్ బాషా ఎస్. కె. అల్తాఫ్. ఎస్. కె. ఫయాజ్. కసిరెడ్డి సునీల్ రెడ్డి. అక్కంపేట టిడిపి నాయకులు ఇనమడుగు వేణు రెడ్డి ఇనమడుగు పెంచల్ రెడ్డి తుమ్మలచెర్ల ఆంజనేయులు వాసు తదితరులు పాల్గొన్నారు.



# సబ్ రిజిస్టర్‌కు ఘన సన్మానం

**ఉదయగిరి మేజర్ న్యూస్.:** ఉదయగిరి ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా పనిచేస్తూ పదోన్నతి పై రెగ్యులర్ సబ్ రిజిస్టార్ గా ముత్తు కూరు కు బదిలీ పై వెళ్లిన మెల్కీ రోషన్ ను మంగళవారం రిజిస్టర్ కార్యాలయ ఆవరణలో సిబ్బంది డాక్యుమెంట్ రైటర్లు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మెల్కీ రోషన్ మాట్లాడుతూ ఏడాదికాలంగా ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా పనిచేశానని, తనకు సహాయ సహకారాలు ఆదరాభిమానాలు చూపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ వి సుబ్బరాజు కు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు అప్పగించారు.

# జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**– నిరుద్యోగుల ఇంటర్వ్యూలు**



**మనుబోలు. మేజర్ న్యూస్.** నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే కోటం ప్రభుత్వం లక్ష్యమని సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. మండల కేంద్రంలోని మనుబోలు కోదండరాంపురం సిఆర్ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే ప్రారంభించి అక్కడ జరిగిన సభలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1075 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాతనాలుగు జాబ్ మేళాలు ఇంతవరకు నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక్క జాబ్ మేళా కూడా నిర్వహించలేదని అప్పటి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పైన ఆయన విమర్శలు చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం లో ఇంతవరకు నాలుగు జాబ్ మేళాలు నిర్వహించి అనేకమంది యువతీ యువకులకు ఉద్యోగాలు వసతి కల్పించాలని చెప్పారు. 16 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయని నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం మా ఉద్దేశం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా నారా లోకేష్ దావోస్ వెళ్లి అనేక పరిశ్రమంలో రాష్ట్రానికి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఒక నిరుద్యోగి ఉద్యోగం ఇస్తే ఆ కుటుంబం ఎంతో హాయిగా బతుకుతున్నారని లక్ష్యంతో లోకేష్ గారు చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. 240 ఎకరాలలో 2000 కోట్ల రూపాయల తో భారీ పరిశ్రమలు త్వరలో నెలకొల్పు తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు ఈ సందర్భంగా ఆయన మంగళవారం వచ్చిన అనేక కంపెనీల జాబితాను సభలో చదివి వినిపించారు. మనుబోలు మొదటిసారిగా జాబ్ మేళా పెట్టడంతో అనేకమంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు సిఆర్ఆర్ కళ్యాణమండపం కోలాహలంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి స్కిల్ డెవలప్మెంట్ డి. ఎస్ డి ఓ. అబ్దుల్ ఖయ్యూం. జేడీఎం పి హైమావతి. ఎంపీడీవో కే జలజాక్షి. ఏం సి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య. మనుబోలు నీటి సంఘం అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి. చేరెడ్డి పద్మనాభ రెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గోలు రామిరెడ్డి అల్లారెడ్డి రవీందర్ రెడ్డి. మోడీ బోయిన వెంకటరామయ్య. వీఆర్వోలు నాగార్జున రెడ్డి బల్లి శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

# చెంచు రామయ్య జలాశయంలో చేప పిల్లల విడుదల



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలోని పి చెంచు రామయ్య జలాశయంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మంగళవారం 40% రాయితీతో 1.89 లక్షల చేప పిల్లలను మత్స్యశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్, తాసిల్దార్ ఎల్ రామ్మోహన్ స్థానిక నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మత్స్యకారులు అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. మత్స్యకారులు చేప ల పెంపకం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది రమేష్ బాబు, సుధీర్, వీఆర్వో వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏ వెంకటరామయ్య, వి ఎఫ్ ఏ లు నాయకులు బయన్న,కిరణ్,నరసింహారావు అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కార్పొరేషన్‌కు రూ.5,000 కోట్లు కేటాయించాలి

**యాదవ హక్కుల పోరాట సమితి డిమాండ్**



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరంలోని రాదే గెస్ట్ ఇన్ నందు బొమ్మి నాగ కిశోర్ యాదవ్ అధ్యక్షతన యాదవ కార్పొరేషన్‌కు ప్రభుత్వం వెంటనే రూ. 5,000 కోట్ల నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని యాదవ హక్కుల పోరాట సమితి హెచ్చరించింది. మంగళవారం నెల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ్ హక్కుల పోరాట సమితి ప్రతినిధులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. నిధులు లేక నిర్వీర్యమైన యాదవ కార్పొరేషన్‌కు తక్షణమే రూ. 5,000 కోట్లు కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్ రాజధానిలో యాదవుల కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించాలి. వసతులు లేక ఇబ్బంది పడుతున్న బీసీ మరియు యాదవ విద్యార్థులకు మెరుగైన విద్యా, వసతి సౌకర్యాలు కల్పించాలి. మార్కాపురం జిల్లాను కాటమరాజు జిల్లా గా నామకరణ చేయాలి. రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి. 15 రోజుల గడువు – ఆమరణ దీక్ష హెచ్చరిక: మేకల రాములు యాదవ్ తెలంగాణలో పోరాటాల ద్వారా యాదవ కార్పొరేషన్‌ను, యాదవ భవనాన్ని సాధించుకున్నామని, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ తమ హక్కుల కోసం పోరాడుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు. యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నాయకత్వంలో ఈ డిమాండ్లను ప్రభుత్వానికి పంపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం 15 రోజుల్లోగా సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, రాములు యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో యాదవ భవన్ ట్రస్ట్ చైర్మన్ బొమ్మి నాగకిషోర్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సమాది శ్రీనివాస్ యాదవ్, రావుల పల్లి వెంకట జ్యోతి యాదవ్ చెవుకుల జనార్దన్ యాదవ్ ఉడుత మురళి యాదవ్, మనోజ్ కుమార్ మరియు ఇతర యాదవ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో "వజ్రప్రహార్" ఆపరేషన్ -300 ఇళ్ల తనిఖీ -- 16 బైక్‌లు సీజ్

**నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్):** మాదకద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టిన "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తుకూరు మండలం ఎమ్మార్వో కాలనీలో మంగళవారం కార్డన్ ఉ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ముత్తుకూరు ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వేణు సహా 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 ఇళ్లను తనిఖీ చేయగా, పత్రాలు లేని 16 బైక్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు ఆపరేషన్ వజ్రపుహార్ క్రింద ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఉన్నత స్థాయి అధికారులు తెలియజేశారని అంతే కాకుండా గంజాయి తదితర మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే 1972, 112 లేదా కంట్రోల్ రూమ్ నంబర్‌కు తెలియజేయాలని ఈ సందర్భంగా ఇంచార్జ్ సీఐ వేణు తెలియజేశారు.



# వి ఎస్ యు లో ఘనంగా ప్రపంచ సోషల్ వర్క్ దినోత్సవం

**వెంకటాచలం మేజర్ న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ సోషల్ వర్క్ డే సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సోషల్ వర్కర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఫీల్డ్ వర్క్ ద్వారా అనుభవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ, సోషల్ వర్క్ మానవతా విలువలను పెంపొందించే గొప్ప వృత్తి అని తెలిపారు. శాస్త్రీయ దృక్పథంతో సామాజిక సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల్లో సోషల్ వర్క్ విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. మధుమతి మాట్లాడుతూ, బలహీన వర్గాల సంక్షేమం కోసం విద్యార్థులు సేవా స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ప్రిన్సిపల్ ఆచార్య సి. హెచ్. విజయ విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సోషల్ వర్క్ ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. 18.33





## జాతీయ రహదారి పై దీపాలు ఏర్పాటు..

వరికుంటపాడు -మేజర్ న్యూస్: మండలంలోని వేంపాడు పంచాయతీ భోగ్యంవారిపల్లి 565 జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.గత పదేళ్లు గా రాత్రి సమయంలో రహదారి వైపు వెళ్ళాంటే తీవ్ర ఇబ్బంది పడేవారు. రహదారిని దాటేటప్పుడు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి.దీంతో ఈ ప్రాంతం తరచూ ప్రమాదాలకు నిలయంగా మారింది. వాహనదారులు, స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు.ఈ నేపథ్యంలో రహదారి అధికారులు స్పందించి ప్రమాదాలను నివారించాలనే నెపంతో యాక్సిడెంట్ జోన్లు గుర్తించిన ప్రాంతంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో వెలుగులు కనిపించడంతో వాహనదారులకు దారి స్పష్టంగా కనిపించి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆత్మకూరులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే 27 వ ఉపవాసం రోజున మంగళవారం ఆత్మకూరు నియోజకవర్గం లోని ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందును మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఏర్పాటు చేశారు. మంత్రి ఆనం ముస్లిం సోదరులతో కలిసి స్థానిక రహమతీయ మసీదు లో సామూహిక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ప్రత్యేక ముందస్తు రంజాన్ శుభాకాంక్షలను మంత్రి ఆనం తెలిపారు. ఆత్మకూరులో షాదీ మంజిల్ ను మంజూరు చేస్తూ ముస్లింలకు మంత్రి ఆనం వరాల జల్లు కురిపించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్ని సంక్షేమ పథకాల్లోనూ ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ రంజాన్ పర్వదినం అందరికీ శుభాలు కలగాలని, ప్రపంచ దేశాల్లో శాంతి వాతావరణం నెలకొనాలని, మన దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముస్లిం సోదరులతో కలిసి ఆయన అల్లాను ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాళ్లూరు గిరినాయుడు, తుమ్మల చంద్రా రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గౌస్ బాషా, మహబూబ్బాషా, సూరా భాస్కర్ రెడ్డి, రేష్మా, తోడేటి వెంకటయ్య, ఎల్ వి రమణయ్య, పులిమి శైలజా రెడ్డి, కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్య, ఇందూరు వెంకట రమణా రెడ్డి, సర్దార్, హయత్ బాషా, ఖాదర్ బాషా, ఇనాయతుల్లా, ఖాదర్ బాషా, గౌస్, పలువురు ముస్లిం ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంతరాయ రహిత విద్యుత్ సేవలపై.. స్పెషల్ ఫోకస్...

**అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలి..**
**క్షేత్రస్థాయి సుదర్శనతో సమస్యలు గుర్తించాలి..**
**యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి..**
**పీఎం సూర్యఘర్.. కరెంటోళ్ళ జన బాట**
**కార్యక్రమాలు వేగవంతం చేయాలి...**
**నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు**

## ఎం శ్రీధర్ దిశ నిర్దేశాలు...



నెల్లూరు/వేదాయపాలెం మేజర్ న్యూస్.. నెల్లూరు టౌన్ డివిజన్ అధీనంలో ఉన్న సబ్ స్టేషన్ల పరిధిలోని సౌకర్యార్థం అంతరాయరహిత విద్యుత్ సేవలందించడం అధికారులు సిబ్బంది ప్రథమ కర్తవ్యం గా భావించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మన్నేపల్లి శ్రీధర్ సూచించారు. మంగళవారం స్థానిక విద్యుత్ భవన్లోని టౌన్ డివిజన్ కార్యాలయ చాంబర్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్.. అసిస్టెంట్ ఇంజనీర్లతో సమీక్షించిన ఆయన పలుదిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయా సెక్షన్లలో పనిచేసే సిబ్బంది ఎల్లవేళలా స్థానికంగా అందుబాటులో ఉండాలని.. ముఖ్యంగా లైన్ మెన్ లు పోల్స్ ఎక్కేందుకు.. లైన్ల మరమ్మతులు.. ఇతరత్రా పనులకు ప్రైవేటు వ్యక్తులను ఉపయోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని... ఆయా సబ్ స్టేషన్లలో పనిచేసే లైన్ మెన్ లు స్వచ్ఛందంగా ఫీల్డ్ వర్క్ చేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యక్తులను పురమాయించి పనులు చేయించరాదని.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు..సిబ్బంది క్షేత్రస్థాయి ఫీల్డ్ వర్క్ తో లైన్ లాస్..లో ఓల్టేజీ సమస్యల తోపాటు ట్రాన్స్ ఫార్మర్లలో తలెత్తిన లోపాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముక్తి బిజిలి యోజన పథకం ద్వారా గృహాల్లో సౌరవిద్యుత్ వెలుగులు నింపే బృహత్తర కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అదేవిధంగా ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో సూపరింటెంటింగ్ ఇంజనీరు కే రాఘవేంద్రం మార్గదర్శకాలతో చేపడుతున్న కరెంటోళ్ళ జనబాట కార్యక్రమానికి ప్రజలు..వినియోగదారుల నుంచి స్పందన లభిస్తుండడం అధికారులు సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు.. అసిస్టెంట్ ఇంజనీర్లు.. సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా పోలేరమ్మ జాతర



కొడవలూరు మేజర్ న్యూస్ : కొడలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామం తపాతోపు కాలనీలో టి డి పి ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు తువ్వర ప్రవీణ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవం అత్యంత వైభవముగా మంగళవారం ఉదయం జరిగినది, అమ్మవారికి పూజ నమస్కారాలు, అమ్మవారికి మొక్కుబడులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి , మాజీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కరకటి. మల్లికార్జున్ , యాల్లాయపాలెం ఎంపిటిసి సభ్యులు గరికపాటి రాజేంద్ర కుమార్ , పోశం రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి , గ్రామపార్టీ అధ్యక్షులు మందపాటి రమణారెడ్డి ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ , గ్రామ మాజీ ఉప సర్పంచ పాటూరి, రమేష్ బాబు , గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పుల్ల మోహన్ రావు , మరియు స్థానిక కాలనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఆత్మకూరులో 70 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.మంగళవారం ఆత్మకూరు పట్టణంలో 70మంది లబ్ధిదారులకు 44.63 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను మంత్రి అందజేశారు. అలాగే పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు రూ 5 లక్షలు చొప్పున బీమా మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక ఆత్మకూరు నియోజకవర్గంలోనే 742 మంది లబ్ధిదారులకు 6.94 కోట్ల రూపాయలను అందించి ఆ కుటుంబాలకు తోడుగా నిలిచామని మంత్రి పేర్కొన్నారు. పేదలకు ప్రతి విషయంలోనూ మంచి చేయాలని ఆలోచనతో తమ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నెల్లూరులో "వజ్రప్రహార్" ఆపరేషన్

**-వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ సర్చ్**

**-280 ఇళ్ల తనిఖీ -14 బైక్‌లు సీజ్**



నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నక్కలగుంట,బీవీ నగర్ ప్రాంతాల్లో సోమవారం కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో టౌన్ ఏఎస్పీ దీక్షా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 30 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా 280 ఇళ్లను తనిఖీ చేయగా, వాహనాల తనిఖీలలో సరైన పత్రాలు లేని 14 బైక్‌లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా పాత కేసుల్లో ఉన్న 4 రౌడీషీటర్లను, 5 మంది అనుమానితులను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించారు. అంతేకాకుండా రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు "ఆపరేషన్ వజ్రపహార్"క్రింద ఇలాంటి చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలియజేశారని, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి తదితర మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే 1972, 112 లేదా కంట్రోల్ రూమ్ నంబర్‌కు తెలియజేయాలని ఈ సందర్భంగా ఏఎస్పీ దీక్ష సూచించారు.

## వెండి కిరీటాలు ఏర్పాటుకు కొలతలు.



ముత్తుకూరు,( మేజర్ న్యూస్) కృష్ణపట్నం గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో 19 విగ్రహాలకు వెండి కిరీటాలు ఏర్పాటు చేసేందుకు దేవదాయ ధర్మదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ ఆదేశాల మేరకు చెన్నైకి చెందిన ప్రముఖ జ్యువెలర్స్ ఆచార్యులు ఆర్ముగం కొలతలు కార్యక్రమాన్ని మంగళవారం ఆలయ ప్రాంగణంలో చేపట్టారు. ఆలయంలోని మూల విరాట్ లు తో పాటు ఉత్సవ విగ్రహాలకు కొలతలు వేయడం జరిగింది. ఇటీవల ఆర్ జె సి కృష్ణపట్నం శివాలయం కు వచ్చినప్పుడు ఈ ప్రతిపాదన అంశాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గిరి కృష్ణ తెలియజేయగా ఆయన ఆమోదం తెలిపినారు. కొలతలు పూర్తి అయిన తర్వాత ఖర్చు విషయంపై అంచనాల రూపొందిస్తామని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెల్లడించారు.

# కాకుటూరులో రైతన్నా మీకోసం కార్యక్రమం



వెంకటాచలం, మేజర్ న్యూస్ : కాకుటూరు గ్రామంలో నిర్వహించిన "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా మూడవ విడత పెట్టుబడి సాయం అందినట్లు వివరించారు. స్వర్ణ ఆంధ్రా 2047 లక్ష్యాలతో ప్రభుత్వం చేపడుతున్న ఐదు ప్రధాన దిశలపై అవగాహన కల్పించారు.అలాగే చౌటపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులు తమ వరి పంటను మద్దతు ధరలకు విక్రయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ వాయుల శ్రీను బాబు పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ వైస్ ఎంపీపీ వాయిల శీను బాబు అనారోగ్యంతో నెల్లూరు సెయింట్ జోసెఫ్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విషయం తెలుసుకొని మంగళవారం వైద్యశాలకు వెళ్లి ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. చినిబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కు ఏ. పి. వై.ఎస్.ఆర్. టి. ఏ. నేతల వినతి పత్రం



**నెల్లూరు బాలాజీనగర్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్ లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ వై ఎస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం అందచేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసోసియేషన్ నాయకులు కలిశారు ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్ తో మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా పే రివిజన్ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, పి ఆర్ సీ అమలయ్యే వరకు ఉద్యోగులకు 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ కరవు బత్యలను, విడుదల చేయాలని కోరారు. పై సమస్యలతో పాటుగా ఇంకా పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. కె. మునీర్ జాన్, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం

సంగం,మేజర్ న్యూస్: సంగం మండలం అన్నారెడ్డి పాలెం గ్రామంలో మంగళవారం మంత్రి అనం చేతుల మీదిగా సీఎం రిరీఫ్ చెక్కులు పంపిణి జరిగింది.ఆయన మాట్టాడుతూ మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ వారికి అన్ని విధాలుగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం సంగం మండలం అన్నారెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో 12 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.4.91 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అందజేశారు. అలాగే పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రమాదంలో మృతి చెందిన ఓ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును కూడా అందించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదారంగా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా



నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన వారికి సకాలంలో సహాయం అందించేలా చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# సంగం కావలి కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సంగం,మేజర్ న్యూస్: సంగం మండలంలోని కావలి కాలువలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. కాలువలో మృతదేహం తేలుతూ కనిపించడంతో స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు ఎవరు, ఎలా మృతి చెందారు అనే విషయాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విపిఆర్ పౌడేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తో ఫాపంపిణీ

**ఉదయగిరిమేజర్ న్యూస్ :** ఉదయగిరి పెద్ద మసీదులో రంజాన్ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇమాములు మౌజనులకు రంజాన్ తోపాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి సీతారాంపురం దుత్తలూరు వరికుంటపాడు మర్రిపాడు మండలంలోని అన్ని మసీదుల, ఇమాములు, మౌజనులకు, 160 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.